పటం చాటుచేసి రెబెక్కాకు ఒక్కముద్దిచ్చాడు. రెబెక్కా "ఇందుక్కాదు పటమిస్తా దొరసానమ్మగారు" అంటూ తన బుగ్గ తుడుచుకుంది. మోసెస్సు అన్నాడు "నీకు మంచి కిసిమిసి" అని. రెబెక్కా "చాల్లే నడీదిలో" అంది.

మోసెస్సు అన్నాడు "రెబెక్కా! నా ప్రియమైన రెబెక్కా! యేసుపటం గోడనువున్నప్పుడు యేసు తాను ప్రజల యెడ చూపించిన ప్రేమను మనకు చాటుతూవుంటాడు. యేసు పటం మనచేతుల్లోవున్నప్పుడు మనల్ని మనయొక్క యే ప్రేమ అయితే గలదో ఆయొక్క ప్రేమను లోకానికి చూపమంటాడు" అని. రెబెక్కా అంది "యేసు మనచేతుల్లో పటంగా గాక, గోడమీద పటంగా గాక, మనహృదయంలో భావంగా వుంటే?" అని. మోసెస్సు "మనం మన ప్రేమను లోకానికి తెలియకుండా మనలో మన యిద్దటికే తెలిసేటట్టు అనుభవించాలి" అన్నాడు.

రెబెక్కా నవ్వింది. నేడు మహా మంచి కిసిమిసి అయిందోయి నీ ప్రసంగంవల్ల" అని. రెబెక్కా సంపుల్ల పుండరీక పుష్పంలా విఅగబడి నవ్వింది!

.... .... .... .... ....

## ఎట్టిటి మట్టిపళ్లు - ఎట్టి టోపీలు

ఒకానొక దేశనాయకుడు వస్తాడనిచెప్పి, పోలీసుదళాన్ని, 50 గజాల కొక్కొక్కడిగా, నిలబెట్టి, రోడ్డంతా కాపలాకాయమన్నారు. జనం ఎవరూ ఆ మధ్యను నడువకూడదు. ఎవరూ మాట్లాడకూడదు నాయకునకే ఆదారి, ఆ తదంగము అదంతా?

ఇదంతా ఈ మధ్యను జరిగినది సుమండీ! మన నాయకులు సంఖ్యలోను, సమాచారంలోనూ ఎక్కువ అయిన ఈరోజుల్లోనే: ఏనాడో ఇంగ్లీషువాళ్లు పరిపాలనచేసిన ఆ రోజు అయితే, "పరాయిప్రభుత్వం, వాళ్ళకేం ఎంతఖర్చు అవితేం," అని అనుకోవచ్చుకాని, ఈ రోజుల్లో కొన్ని లక్షలు ఈకమానులకని, కమామీషులకని వెచ్చించడముందే అది నిజంగా గర్హించతగ్గదే వారేంకారణం చెప్పినా. అయినా చూచేవానికి కడుపు ఒక మూల మాడుతూ వున్నా, కన్నుల పండవగాచూస్తూ కరతాళ ధ్వనులు చేస్తూండగలడు. అది ఈ యేర్పాటంతలోనూ వున్న మహాకీలకం.

మాట్లాడే వ్యక్తి దేన్నిగురించి మాట్లాడు? దేశదేశాల మధ్య, ఖండ ఖండాలమధ్య శాంతి కావలసిన వస్తువుఅని, విజ్ఞానమువల్ల విడివడిన మారణాస్త్రములన్నీ వినాశకరములనీ, యుద్ధం మానవునియొక్క ఆలోచనలోనే వుండకూడదని, అంతా ఒక యెత్తునుండి ఉపన్యసిస్తూ ఉన్నాడు. ఉద్యోగస్థులు తలలూపుతూ వున్నారు. ఉన్నవారు లేనివారుకూడా మహ బాగా చెప్పేడు అంటే, చెప్పేడు అని ఊఁ—ఆకాశమందుకున్నారు.

రాత్రి ఇంటికి వచ్చి నేనున్ను పడుకున్నాను. పడుకుంటే ఎంతసేపటికి నిద్రపట్టదే? మానవప్రకృతిలో మానసికపు కృతి బహూ విచిత్రమైనది అని అనుకుంటాను. నా మనోవేగము, వెనకముందూ నేడూకూడా గమనించడానికి పూనుకొంది. రష్యా, అమెరికా, బ్రిటన్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, మున్నైన దూరఖండాల యొక్క ముఖ్యపట్నాలను తిలకిస్తూ, అక్కడక్కడున్నటువంటి ప్రజలెట్టివాళ్లో తిలకించసాగాను. అసలు ఎన్నడూ నేనా దేశాలు చూడలేదనుకోండి! అయితే మనస్సుకేం

లోటు? ఒకమాటు ఏరోప్లేనుమీద, ఒకమాటు రైలుబండీమీద, ఒకమాటు కోచ్‌మీద, ఒకమాటు డోలీమీద ఇలా వెళ్ళిపోయి నాను. ఒక్కొక్కసారి నడచినట్టే నడచి యీదేవాణ్ణి. అంతలోకే నీళ్లెలావచ్చాయో? జనం సందడిగావుంటే ఆగలేక తప్పించుకు తిరిగేవాణ్ణి ఒంటరిగా! మటీన్నీ ఒక్కొక్కప్పుడు దేవాసుర యుద్ధం, ఒక్కొక్కప్పుడు రామరావణాసుర యుద్ధం కూడా ప్రత్యక్షమైనాయి. కోతులు కోతులులాగే తోకలతోటి, రాక్షసులు రాక్షసులలాగే పెద్ద కోరలతోటి కనబడ్డారు. ఇవన్నీ పోనీ భూగోళశాస్త్రంలోను, పురాణాల్లోను చదివాను అని అనుకోండి. దీనిసంగతి ఏం చెబుతారు? ఎన్నడూ చూడని ఆలోచనలు కూడా కొన్ని గోచరమైనాయి యీ మనోనేత్రానికి. అవి నీడలా అంటే నీడలుకావు. నీడలకు ఒక నియమము, అసలు దానికీ సంబంధించి వుంటుంది. ఈ క్రొత్తగా గోచరించింది ఎవరికీ చెందిందికాదు. తెల్లాటిచూడ్డం తటస్థిస్తుందా, తుడుపుడు కత్తేను చూచినట్టు, పచ్చగడ్డికోసే పడుచుని చూచినట్టు, రిక్షావాణ్ణి కను గొన్నట్టు, అని అంటే లోకంలో నేను కన్నది ఆ లోకం అను కుంటాను. లోకంబులుతెగి, లోకస్థులుతెగి, ఆ వెనుక కానవచ్చే పెంజీకటి కవ్వలనుండే వెలుగుకూడా నిర్వచింప బడిందికాని, నా మనోనేత్ర దృశ్యము నిర్వచింపబడరానిది.

అంతచేటు నిర్వచింపబడరానిదవితే, ఇక కథేం వ్రాస్తావు అని అడుగవచ్చు పాఠకులు. పాఠకులకు ఆలాంటి ప్రశ్న వేయ డానికి హక్కువున్నది. స్వర్ణయుగమంటే అర్థమడిగిన పాఠకులకు ఇదోవ్యర్థప్రశ్నరాబోదు. కొందఱన్నారు—స్వర్ణ యుగమంటే — ప్రతిమనిషీ బంగారు పోతలోవుండేవాట్ట

ఆ యుగంలోనని. అయితే నా అర్థం అదికాదు. స్వర్ణయుగం అంటే సౌఖ్యయుగం అని నా వ్యాఖ్యానం.

దేశదేశాలమధ్య శాంతి సౌఖ్యాలుండాలనే కాదు. దేశంలోకూడ అంతశ్శీలత హెచ్చయి దానంతటదే భద్రత చేకూరాలని పటాలన్ని ఏలాలేకుండా చేయాలని ఎంచుతూ వున్నాయో, పోలీసుల్ని కూడా అలాలేకుండా చేయాలని. అప్పుడది స్వర్ణయుగమని నా తాత్పర్యము. ఈ దృష్టినే ఆ రోజు నాకు తెల్లాఱింది.

వెంటనే వెళ్ళిచూచాను. గత సాయంత్రం చూచిన రోడ్డంతాఖాళీ! మనుష్యులులేరు. మనుష్యుల నరికట్టే పోలీసు దళంలేదు. పశువులాళ్లు పశువుల్ని ఆ దారినే తోల్తున్నారు. కూలీలు ఆ దారినే నడుస్తున్నారు. ఒక్క పోలీసూ నాకు కనబడలేదు. అయితే ఆ పోలీసులు ఒక పదిహేను వందలైనా వుంటారు. వీళ్ళంతా ఏమైయుంటారు అని విస్తుపోయాను. ఏర్పాటు తెలియకే అనండి. వెఱ్ఱివానిలా కొంతసేపు తికమకపడ్డాను.

ఒకటుంది చూడండి! పోలీసువానియొక్క ఎత్తు, ఎఱ్ఱని టోపీవల్ల, పోకజోడుయొక్క ఒత్తిడివల్ల బోధపడగలవు. ఎఱ్ఱనిటోపీలయొక్క ఎత్తు మరికనబడలేదుగాని, జోళ్ళయొక్క ఆనవాలు కనబడింది. దాంతో ఇలా వెళ్ళకూడదా వీళ్ళు అని ఊహించాను. ఆ దారి పుచ్చుకున్నాను.

తిన్నగా వెళ్ళి వెళ్ళి ఒక సమస్థలంలో ఒక మఱ్ఱిచెట్టును దరిసాను. మఱ్ఱిచెట్టుచుట్టూ ఒక సిమెంటు దిమ్మవుంది. చెట్టు చాలా పెద్దది కొమ్మలనిడివి హెచ్చే, ఊడలసంఖ్య హెచ్చే. అంచేత అన్నాళ్ళనుంచి అక్కడ నిలవగలిగింది. ఆ దిమ్మమీద

ఈ పదిహేనువందలమంది తమ పదిహేనువందల నిడుపాటి ఎఱ్ఱటిటోపీలు పెట్టి దిరీసు వేసుకొంటూ, జోళ్ళు తొడిగారు, తిరుగ ఎక్కడకో వెళ్ళడానికి : ఎక్కడో కాపలా కాయడానికి.

ఈ లోపున ఒకగాలి వీచింది. ఆ చెట్టుయొక్క ఎఱ్ఱటి పళ్ళు వాళ్ళతలమీదపడి కాళ్ళముందు నిల్చాయి. వెంటనే వాళ్ళు ఆ ఎఱ్ఱటి మట్టిపళ్లను తమ నల్లటి జోళ్ళతో నలగ్రదొక్కి మళ్ళీ ధరించారు తమ ఎఱ్ఱటోపీలను.

"ఏమర్రా! మీ యెఱ్ఱటోపీలను నెత్తిమీద పెట్టు కున్నారు. ఈ యెఱ్ఱటి మట్టి" పళ్ళను మట్టేశారు. ఇదా మీరు నేర్చిన పాఠం? అని అడిగాను. పదిహేనువందల మంది పోలీసులు నా వైపు తమ తమ తుపాకులయొక్క విచ్చుకత్తుల్ని చూపిస్తూ "మిమ్మల్ని అడ్డమడి అసలు ఇలా ఎవరురమ్మ న్నారూ?" అని ప్రశ్నించారు.

"ఎఱ్ఱటి పళ్ళను ఏరుకోవడానికి" అని జవాబుచెబుతూ నిష్క్రమించాను.

.... .... .... .... ....

## అ గ సా లె కుం ప టి

అనగనగా ఓ శ్రీకృష్ణపట్నంలో విశ్వకర్మ వీరబ్రహ్మం అనే అతనికి గొప్పకర్మయోగి అని ప్రతీతి. ఆ ప్రతీతి వింటూరాగా పరాయివూళ్లో అగ్రకులస్తులైన వేదాంతం పరబ్రహ్మంగారనే ఆయనకు ఓమాటు ఎవరా యీ వీరబ్రహ్మంగారు అని చూడ బుద్ధిపుట్టింది.